## మంజులారెడ్డికి కరోనా వారియర్ అవార్డు

**హుస్నాబాద్, కోహెడ, జనవరి19, ప్రభాతవార్త :** ప్రాణాం తకమైన కరోనావైరస్ బారిన పడిన ప్రజల ను ఆదుకు నేందుకు అండగా చిలిచి తోడుగా ఉన్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డిని రియల్‌హీరో సోనూసూద్ ప్రత్యే కంగా అభినందిస్తూ కరోనావారియర్ అవార్డును ప్రధానం చేయడం పట్ల సంతోషంగా ఉందని అన్నారు. ఇదంతా తమ యువసేన అంకితబావం, ప్రోత్సా హంతోనే సాధ్య మైందని మంజులారెడ్డి వ్యాఖ్యానించారు.



సోనూ సూద్ చేతుల మీదుగా అవార్డు అందు కుంటున్న మంజులారెడ్డి

# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

### మూడు రోజుల పాటు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

**సిద్దిపేట రూరల్, జనవరి 19, ప్రభాతవార్త :** సరస్వతి విద్యాపీఠం అధ్వర్యంలో ఈనెల 20 నుంచి 22 వరకు మూడు రోజుల పాటు సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని తడకపల్లి శ్రీ విద్యారణ్య అవాస విద్యాలయంలో రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు సర్వం సిద్ధం చేశారు. విద్యాపీఠం ఏర్పడి 50 యేండ్లు పూర్తియైన సందర్భంగా స్వర్ణోత్స వాలలో భాగంగా ఈ యేడు తడకపల్లి విద్యారణ్య అవాస విద్యాలయంలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని సరస్వతి విద్యాపీఠం జిల్లా అధ్యక్షులు తడకమడ్ల ఈశ్వరయ్య, ప్రతినిధులు ఉప్పల భూపతి, కొమురవెల్లి శేఖరం, వైకుంఠం, లింగమూర్తి, నారాయణ, నాగరాజులు తెలిపారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కబడ్డీ, ఖో-ఖో, బ్యాడ్మింటన్, క్యారం, చెస్ , టగ్ అఫ్ వార్, వాలీబాల్, టెన్నికాయిట్, యోగసన్ పోటీలను మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత పోటీలలో భాగంగా పరుగు పందాలు, రిలే పరుగు, జావలిన్ త్రో, షాట్‌పుట్, డిస్కస్, హామర్, లాంగ్ జంప్, హై జంప్, ట్రిబుల్ జంప్ క్రీడాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యాపీఠానికి సంబంధించిన విద్యాలయాల నుంచి 1500 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు.

## న్యాయవాదికి నేషనల్ యూనిటీ అవార్డు



నేషనల్ యూనిటీ అవార్డును అందుకుంటున్న న్యాయవాది లక్ష్మణ్ కుమార్

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి19 ప్రభాతవార్త:** తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి అందిస్తున్న నేషనల్ యూనిటీ అవార్డు 2023 అవార్డుకు మెదక్ పట్టణానికి చెందిన న్యాయవాది జి. లక్ష్మణ్ కుమార్ ఎంపికయ్యారు. గురువారం నగరంలోని బొగ్గులకుంట ఆంధ్ర సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ హ్యూమన్ రైట్స్ కమీషన్ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా నేషనల్ యూనిటీ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు డా.ఎం. రాజనారాయణ్ మాదిరాజ్ మాట్లాడుతూ ప్రముఖ న్యాయవాదిగా మెదక్ జిల్లా ప్రజల గుర్తింపు పొందిన లక్ష్మణ్ కుమార్ వృత్తి పరమైన సేవలతో పాటు సామాజికంగానూ చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందుకున్నారన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, వెనుకబడిన వర్గాలకు ఉచితంగానే న్యాయ సేవలు అందించడానికి లక్ష్మణన ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. అవార్డు గ్రహీత అడ్వకేట్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఈ అవార్డు ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ పురస్కారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ అవార్డు వచ్చేలా ప్రోత్స హించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

**-యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి**



కలెక్టరేట్ ముందు నిరసన తెలుపుతున్న యువజన కాంగ్రెస్ నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి19 ప్రభాతవార్త:** ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు యువజన కాంగ్రెస్ పోరాటం ఆగదని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ హైకోర్టు పోలీస్ అభ్యర్థులకు 7 మార్కులు కలుపుతూ వారిని మెయిన్స్‌కు క్వాలిఫై చేయాలని వెల్లడించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. అలాగే లాంగ్‌జంప్ విషయంలో పాత విధానాన్ని కొనసాగించాలన్నారు. పోలీసు అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు యువజన కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్, దయాసాగర్, సంతోష్, నర్సాపూర్ అధ్యక్షులు రియాజ్ అలీ, మండలాల అధ్యక్షులు ఆదిల్, రాజు, ధన్‌సింగ్, శ్రీశైలం, చింటూ, ఫస్సీ, ప్రభాకర్, రవికాంత్, కృష్ణ, ముజయుద్దీన్, పరమేష్, జగదీష్, గంగూల్, రవి పాల్గొన్నారు.

## రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

**దుబ్బాక(భూంపల్లి అక్బర్‌పేట), జనవరి 19, ప్రభాతవార్త :** అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరంపల్లి గ్రామ శ్రీరామ లింగేశ్వరస్వామి అలయ కమిటీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. అలయ కమిటీ చైర్మన్‌గా పూజారి చంద్రం, డైరెక్టర్లుగా గొల్లపల్లి శ్రీనివాస్, ఎలకపల్లి స్వామి, పాతూరు తిరుపతి, ముక్క శ్రీనివాస్, సంఘం దుర్గయ్య కొంద్ర సుగణలను ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన పాలక మండలి సభ్యులను ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, జడ్పీటిసి కడతాల రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చింతల జ్యోతికృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, అలయ అధికారి విశ్వనాథశర్మ, అర్చకులు సాంకేత్ శర్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రారంభించిన అదనపు కలెక్టర్

**అల్లాదుర్గం, జనవరి 19, ప్రభాతవార్త:** కంటి చూపు లేకపోతే ఏ పని మనం సరిగ్గాచేయలేమని, అలాంటి కన్నులను ప్రతి ఒక్కరు ఎంతో జాగ్రత్తగా రక్షించుకోవాల్సిన అవసరం ఉందని మెదక్ అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. గురువారం నాడు అల్లాదుర్గం మండలం చేవెళ్ల గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటే మానవ శరీరంలో అతిగొప్ప అవయవం కన్ను అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో వైద్య బృందాలతో రీడింగ్ గ్లాసెస్, ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్‌లతో వంద రోజుల పాటు సుదీర్ఘంగా, భారీ ఎత్తున్న కంటి వెలుగు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులలో ఉచిత కంటి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. టెలికాం అడ్వైజర్ సభ్యులు డి కాశీనాథ్, అల్లాదుర్గం ఎంపీపీ అనిల్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కంటి వెలుగు కార్యక్రమంలో అవసరమున్న వారికి ఉచితపరీక్షలు చేసి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు అందించడం జరుగుతుందని అన్నారు. అవసరం ఉన్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్‌లను చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ బృహత్తర కంటి వెలుగు కార్యక్రమం వినియోగించుకోవాలని వారు ప్రజలను కోరారు. మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు పి స్వరూపనర్సింలు, అల్లాదుర్గం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు అంజి యాదవ్, నడిమి తండా సర్పంచ్ దేవసోత్ రంజిత్, చేవెళ్ల గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి, నడిమి తండా పంచాయతీ సెక్రెటరీ రాజేశ్వరీ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లెగడ్డ నర్సింలు, ఎంపిడివో విజయ్‌కుమార్‌రెడ్డి, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు.



చేవెళ్ల గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మెదక్ అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

# అంధత్వ నివారణ కోసమే కంటి వెలుగు

## ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



కంటి వెలుగును ప్రారంభిస్తున్న ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తదితరులు

**సంగారెడ్డి, జనవరి 19 ప్రభాతవార్త:** కంటి సమస్యలను పూర్తిగా దూరం చేసే లక్ష్యంగా సిఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా రూపొందించారు. గురువారం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నూతన మండల కేంద్రమైన నిజాంపేటలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని జహీరాబాద్ ఎంపీ బీబీపటేల్, ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు. ఎంపీ బీబీపటేల్, ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డిలు కంటి వైద్యపరీక్షలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ బీబీపటేల్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అధికారులు నాయకులు కంటి వెలుగు పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిగా గ్రామాల్లో వార్డు పరిధిగా పట్టణాల్లో కంటి వెలుగు క్యాంపులను నిర్వహిస్తారు. ఈ క్యాంపుల్లో మెడికల్ ఆఫీసర్, కంటి వైద్యుడు, ఎ.ఎన్ఎం.లు సూపర్‌వైజర్లు, ఆశ వర్కర్లు కలుపుకుని ఆరు నుంచి ఎనిమిది బృందంగా ఏర్పాడి కంటి వెలుగు క్యాంపులో ఉంటారు. క్యాంపుకు వచ్చే వారందరికీ కంటి స్క్రానింగ్ నిర్వహిస్తారు. సాధారణ కంటి వ్యాధులు ఉంటే మందులు సమకూరుస్తారు. వైద్యాధికారులు ఉదయం ఆయా కేంద్రాలకు సరైన సమాయానికి చేరుకుని ప్రజలకు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. వైద్య బృందసభ్యులు అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు, ప్రజలకు వసతి, క్యాంపుకు సమీపంలోనే ఉండేలా చూడాలని అన్నారు. కాగా డాక్టర్లు చేస్తున్న కంటి పరీక్ష విధానాన్ని డాక్టర్లను అడిగి ఎంపీ బీబీపటేల్ తెలుసుకున్నారు. పరీక్షలు చేసుకున్న వారికి అవసరమైన వారికి వెంటనే కంటి అద్దాలను అందజేశారు. ఎంపీపీ అధ్యక్షురాలు క్ర్ర చాందీబాయి, జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, మండల ఎంపీపీ ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, వైద్యా సిబ్బంది, ఖేడ్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నిజాంపేట సర్పంచ్ జగదీశ్వర్ చారి పాల్గొన్నారు.

### పెద్దశంకరంపేటలో..

**పెద్దశంకరంపేట, జనవరి19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అంధత్వ నివారణ కోసం ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం చేపట్టిందని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిలు అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలోని మార్కండేయ మందిర్ వద్ద కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ కంటి వెలుగు శిబిరం ద్వారా ప్రత్యేక చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. కంటి సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే వైద్యాధికారులు కళ్లద్దాలను పంపిణీ చేయడంతో పాటు, శస్త్ర చికిత్సల నిమిత్తం హైదరాబాద్ ఆసుపత్రులకు కూడా రిఫర్ చేస్తారని వివరించారు. ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేషన, సర్పంచి అలుగుల సత్యనారాయణ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళీ పంతులు ఎంపీటీసీలు దత్తు, వీణ సుభాష్‌గౌడ్, దామోదర్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, ఎంపీడీవో రఫిక్ ఉన్నీసా, వైద్యాధికారి సారిక పాల్గొన్నారు.

### కంటి వైద్య శిబిరాలు పూర్తి అయ్యే వరకు ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అంధత్వ నివారణ కోసం నిర్వహిస్తున్న ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజా శర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సూచించారు. సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని నర్సాపూర్ శాలివాహన కుమ్మరి సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంపై గ్రామాల్లో మైకెల ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రతి రోజు ఉదయం 80 మందికి మధ్యాహ్నం 80 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను, కళ్లజోళ్లను అందించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ 31వ వార్డు నాసర్‌పురా మహిళా సమైక్య భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మంజులరాజున్సు, డిఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ కాశీనాథ్, కమిషనర్ రవీందర్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. కంటి వెలుగు కార్యక్రమం పూర్తి అయ్యే వరకు ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించాలన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన శిబిరాలను పరిశీలించిన కలెక్టర్ మున్సిపల్ చైర్మన్‌ను అభినందించారు. అనంతరం సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామ పంచాయతీ అవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు.

### కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం



కంటి అద్దాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సులు సూచించారు. పట్టణంలోని 24వ వార్డు మహిళ సమైక్య భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు, ముత్యాల శ్రీదేవిబుచ్చిరెడ్డి, నాయకం లక్ష్మణ్, నాయిని చంద్రం, కమిషనర్ రవీందర్‌రెడ్డి, మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

### కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**సదాశివపేట, జనవరి 19, ప్రభాతవార్త:** సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ ప్రభుత్వాస్పత్రిలో మన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకాన్ని మన రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శరత్‌లు కలిసి కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ఇట్టి కంటి వెలుగు పథకాన్ని తీసుకువచ్చినందుకు రెండవ విడత పథకంలో భాగంగా వందరోజుల పథకం అని రోజులు కూడా మీకందరికి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి చూస్తారు కాబట్టి అందరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ శరత్ మాట్లాడుతూ మనిషి శరీర భాగాలలో అన్నింటికంటే కంటి చూపు ముఖ్యమన్నారు. కావున కంటి చూపు చూయించుకొని అద్దాలు కూడా ప్రభుత్వం నుండి ఉచితంగా పంపిణి చేస్తారన్నారు. 18సంవత్సరాలు నిండిన వారందరు కూడా చూయించుకోవాని కోరారు. ఇందుకోసం వైద్య సిబ్బంది, డాక్టర్లు అందరు అందుబాటులో ఉంటారన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ మాట్లాడుతూ కంటి వెలుగు పథకం పేదలందరికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అందరు కంటి పరీక్షలను చేయించుకొని వైద్య శిబిరాలను ఉపయోగించుకుని ప్రజలు భాగస్వాములు కావాలని ప్రజలందరిని కోరారు. గ్రామ సర్పంచ్ గంగయ్య, ఎంపిటిసి సత్యనారాయణ, జిల్లా ఎస్పీ రమణకుమార్, అదనపు కలెక్టర్ రాజర్షిషా, డిఎంఅండ్‌హెచ్ఓ గాయత్రిదేవి, ఎంపిపి యాదమ్మ, జడ్పిటిసి శ్రీదేవి, మనోహర్ చక్రవర్తి, ఎంపిడివో పూజ, రైతు బంధు అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి ఆరిఫోద్దిన్, ఎంపిటిసి సునితా సుధాకర్, సర్పంచులు నవీన్, లక్ష్మారెడ్డి, శేఖర్, సంగమేశ్వర్, రాజు, కుమార్, రాందాస్, భీమన్న, మహేందర్, నభి, రాములు, యశ్వంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

**మర్కుక్, జనవరి 19 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలు ప్రారంభించారు. కంటి పరీక్షల నిర్వహణకు ఏర్పాటుచేసిన ఐదు టేబుళ్ళలో కంటి పరీక్షల తీరును పరిశీలించి కంటి పరీక్షల కోసం వచ్చే వారికి ఇబ్బంది కలుగకుండా వైద్య సిబ్బందికి సూచనలు చేస్తూ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి రీడింగ్ గ్లాసెలను వెంటనే అందించాలని, ప్రెస్క్రిప్షన్ గ్లాసెస్‌ను వారం రోజుల్లోగా తెప్పించి ఆశా కార్యకర్తల ద్వారా ఇంటి వద్దనే అందించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి కంటి వెలుగు నిర్వహణ క్యాంపులో నిబంధనల మేరకు నాణ్యత ఏర్పాట్లను పరిశీలించాలని క్వాలిటీ కంట్రోల్ అబ్జర్వర్ డాక్టర్ రాకేష్‌ను ఆదేశించారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లా డుతూ కంటి వెలుగు కార్యక్రమం గొప్ప కార్యక్రమమని, పట్టణాలకు వచ్చి కంటి పరీక్షలు నిర్వహించుకునే స్థోమత లేని గ్రామీణ ప్రజలకు మరియు పట్టణ ప్రాం తాలలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనదని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ భావించి కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని, ఖమ్మంలో జరిగిన సభలో పంజాబ్, ఢిల్లీ ముఖ్యమం త్రులు ఈ కార్యక్రమం పట్ల కెసిఆర్‌ను ప్రశంసించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్, కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ శ్రీదేవి, ఎంపిపి పాండుగౌడ్, స్థానిక సర్పంచ్ లక్ష్మిరాములుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, ఎంపిటిసి నరేందర్, తహసీల్దార్, ఎంపిడిఓ ప్రవీణ్, వైద్యాధికారులు మెరుగు శ్రీనివాస్, శశిశ్రీ, పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, పంచాయతీ పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

### కంటి వెలుగు అద్భుత పథకం

**గజ్వేల్, జనవరి 19 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు పథకం అద్భుతమని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని 1వ వార్డులో చాకలి ఐలమ్మ భవనంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కమిషనర్ విద్యాధర్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందించడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోనే కంటి వెలుగు కార్యక్రమం జరుగుతుందని, ఈ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గజ్వేల్ ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, గజ్వేల్ ఏసిపి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియోద్దీన్, స్థానిక కౌన్సిలర్ బొగ్గుల చందు, కౌన్సిలర్లు బబ్బూరి రజితగౌడ్, గోపాల్‌రెడ్డి, ఉప్పల మెట్టయ్య, బొల్లిపల్లి బాలమణిశ్రీనివాస్‌రెడ్డి, మామిడి విద్యారాణిశ్రీధర్, తలకొక్కుల భాగ్యలక్ష్మిదుర్గాప్రసాద్, సిఐ వీరప్రసాద్, వార్డు అధ్యక్షుడు బాకి స్వామి, మెడికల్ ఆఫీసర్ హరణ్మయి, డిఇఒ లిఖిత్, మాధురి, సిఒ సరిత, మున్సిపల్ మేనేజర్ బాలకిషన్, నాయకులు ఎల్లం, కరీం, అటుకూరి స్వామి, పొన్నాల కుమార్, ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కంటి పరీక్షల తీరును పరిశీలిస్తున్న ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించి కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్మన్, కలెక్టర్



కంటి వెలుగు పథకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎఫ్‌డిసి చైర్మన్

# మాఘస్నానాలకు ఏడుపాయల ముస్తాబు

## సౌకర్యాల కల్పనలో ఆలయ కమిటి, అధికారులు

**పాపన్నపేట, జనవరి 19, ప్రభాతవార్త:** ఈ నెల 21వ తారీఖున హిందువులు జరుపుకునే అమావాస్యను పురష్కరించుకుని ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆలయంలో కొనసాగే మాఘ అమావాస్య పర్వదినాన ఆయా ప్రాంతాల భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. పర్వదినం రోజున మాఘ స్నానాలు ఆచరిస్తే జన్మకు మోక్షం లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి లక్షకు పైగా భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనాకు వచ్చారు. ఇటీవల సింగూరు ప్రాజెక్టు నుంచి వనదుర్గ ప్రాజెక్టుకు పంటల కోసం 0.035 టీఎంసీల నీటిని విడుదల చేసిన విషయం పాఠకులకు విధితమే. సింగూరు నీటినే కాకుండా ఎఫ్ఎన్ఎంఎన్ కెనాల్ నుంచి సైతం పంటల సాగు కోసం నీటిని విడుదల చేశారు. గురువారం ఉదయం నిజాంపూర్ వైపు వెళ్లే గేట్ల ద్వార నీటిని విడుదల చేశారు. ఆయా ప్రాంతాల నుంచి నీరు చేరుకోవడంతో చెక్‌డ్యాంలు నీటితో నిండుకుండలా మారిపోయాయి. భక్తులు చెక్‌డ్యాం, చెరువుల్లోకి దిగి



భక్తులు స్నానాలు ఆచరించేందుకు నీటిని వదులుతున్న దృశ్యం

ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు షవర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఆలయానికి సదూర ప్రాంతాల నుంచి భక్తులు వాహనాల్లో చేరుకునే అవకాశాలు ఉండటంతో వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని చదును చేస్తున్నారు. నదీ స్నానాలు చేస్తే పుణ్యం లభిస్తుందని భక్తులు ప్రగాడంగా విశ్వసిస్తూ ఉంటారు. ఏడుపాయలకు చేరుకుంటే మాఘ స్నానాలు చేయడంతో పాటు వనదుర్గా భవాని మాతను దర్శించుకునే అవకాశం ఉండటంతో ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, హైద్రాబాద్ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తమ పిల్లాపాపలతో చేరుకునే అవకాశాలు ఉన్నాయి. మాఘ అమావాస్య పర్వదినాన మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆలయానికి చేరుకుని పూజలు చేయాలని ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్, ఆలయ ఇఓ సార శ్రీనివాస్‌లు గురువారం ఆహ్వాన పత్రికను అందచేశారు.



వాహనాల పార్కింగ్ కోసం భూమిని చదును చేయిస్తున్న దృశ్యం



నూతన ఎంపీడీవో గణేష్‌రెడ్డిని సన్మానిస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

## ఎంపిడివో గణేష్‌రెడ్డికి సన్మానం

**కొల్చారం, జనవరి 19 ప్రభాతవార్త:** నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన గణేష్‌రెడ్డిని గురువారం టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తాన్ గారి కృష్ణ మాదిగ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బంగారిగళ్ల దుర్గయ్య మాదిగ, సంగాయిపేట అధ్యక్షులు, వార్డు సభ్యులు పెద్దలింగన్నగారి రాజు, టీఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి రాజుమాదిగ, కోనాపూర్ గంగరాములుమాదిగ, ఏసుమాదిగ ఉన్నారు.

## క్రీడాకారులకు పారితోషికం అందజేత

**మెదక్, జనవరి 19 ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఇటీవల నిర్వహించిన తాలుకా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో మొదటి స్థానంలో విజయం సాధించిన శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన వాలీబాల్ టీమ్‌కు జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ రూ. 10 వేల పారితోషకం, అదేవిధంగా పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి మరో రూ.10 వేల పారితోషికం అందజేసి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్బంగా విజయం సాధించిన క్రీడాకారులు పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జెడ్పీ కోఆప్షన్‌సభ్యులు మన్సూర్‌లను ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, కొంతాన్‌పల్లి సర్పంచి గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి సంధ్యారాణి శివకుమార్, నాయకులు కాముని నాగేష్ పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన కంఠారెడ్డి



కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శిస్తున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**నిజాంపేట, జనవరి 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాస యాదయ్య బుధవారం రోజున అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి యాదయ్య పార్థీవ దేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని భార్యకు పదివేల రూపాయలు, రోడ్డు ప్రమాదంలో గాయాలైన నందిగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఇమామ్‌సాబ్, గెల్లు కృష్ణలను పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బక్కన్నగారి లింగంగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, ఓబీసీ సెల్ నాయకులు రాంచంద్రంగౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపిటీసి చింతల స్వామి, మోహన్‌రెడ్డి, మసుద్‌అలీ, రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల బాలయ్య, నాగరాజు, లచ్చయ్య, శ్రీనివాస్, నరసింహచారి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పౌల్ట్రీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

### రామాయంపేట పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం

**రామాయంపేట, జనవరి 19, ప్రభాతవార్త :** రామాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రైతులు పౌల్ట్రీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలని సంఘం చైర్మెన్ బాదె చంద్రం అన్నారు. గురువారం నిజాంపేట మండలం బచ్చురాజ్‌పల్లి గ్రామానికి చెందిన రమావత్ పుల్యాకు పౌల్ట్రీ లోన్ కింద 13 లక్షల యాభై వేల రూపాయల చెక్కును ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేట సంఘం నుండి ఎల్‌టీ లోన్ కింద ట్రాక్టర్, పౌల్ట్రీ, ఫిష్, రైతు నేస్తం తదితర లోన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు రెండు ఎకరాల పట్టా భూములు ఉన్నవారు అర్హులు అవుతారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఇప్పటి వరకు సంఘం నుండి తీసుకున్న లోన్స్ చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రమావత్ లక్ష్మి, వెంకటస్వామి గౌడ్, లద్ద నర్సింలు, నరేందర్, సీఈవో పుట్టి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం విక్రయించమని బెల్ట్‌షాపు నిర్వాహకులతో ప్రమాణం



బెల్ట్ షాపు ముందు పగలగొట్టిన మద్యం సీసాలు

**నిజాంపేట, జనవరి 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన యువకులు గురువారం మద్యం అమ్ముతున్న బెల్టుషాపు నిర్వాహకుల ఇళ్లవద్దకు వెళ్లి మద్యం మళ్లీ అమ్మమని ప్రమాణం చేయించి వారితోనే మద్యం బాటిళ్లను పగులగొట్టించారు. ఈమేరకు యువకులు మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా గ్రామంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా మద్యం కొనేందుకు వస్తున్నారని, అర్ధరాత్రి వరకుమందుబాబులు మద్యం సేవించి రోడ్లపై సీసాలను ధ్వంసం చేస్తున్నారని, మద్యం మత్తులో గ్రామంలో రెండు నెలల నుండి నలుగురు చనిపోయారని, ముగ్గురు ఉరేసుకొని మరణించారని తాజాగా బుధవారం రోజున గ్రామా నికి చెందిన బాస యాదగిరి మద్యం సేవించి కాలుజారి కిందపడిపోయి మరణించాడని, అలాగే ఇంకో వ్యక్తి మద్యం మత్తులో బిల్డింగ్‌పై నుంచి కిందపడి అపస్మారక స్థితిలో ఉన్నాడని ఒకేరోజు రెండు ఘటనలు జరగడంతో గ్రామానికి చెందిన యువకులు బెల్ట్‌షాపులో మద్య బాటిళ్లను ధ్వంసం చేసి మద్యం విక్రయించరాదని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు రాజిరెడ్డి, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## 'కంటి వెలుగు' పేదలకు వరం

### జిల్లా కలెక్టర్ హరీష్

**నర్సాపూర్, జనవరి 19, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం పేదలకు ఒక వరమని జిల్లా కలెక్టర్ హరీష్ పేర్కొన్నారు. గురువారం తిర్మలాపూర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి ఏర్పాట్లను, నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య బృందాలు శిబిరాలకు ఉదయం 8.45 నిమిషాలకు చేరుకొని 9 నుండి 4 గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి అద్దాలు, మందులు అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలోజిల్లా వైద్యాతదికారి చందునాయక్, సర్పంచ్ కవిత, వైద్యాధికారులు, కార్యదర్శి తారాసింగ్,గ్రామస్తులు పాల్గొన్నారు.



తిర్మలాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్



కౌడిపల్లిలో కంటి వెలుగులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



మెదక్‌లో కంటి పరీక్షల తీరును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



పాపన్నపేటలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి చందనరెడ్డి



శివ్వంపేటలో కంటి వెలుగులో పరీక్షలు చేయించుకుంటున్న మహేష్‌గుప్త



మనోహరాబాద్‌లో కళ్లద్దాలను అందజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ తదితరులు



రామాయంపేటలో కంటివెలుగును ప్రారంభిస్తున్న పల్లె జితేందర్‌గౌడ్



చిన్నశంకరంపేటలో కంటి వెలుగును ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి



బాగిర్తిపల్లిలో కంటి వెలుగును ప్రారంభిస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మిరెడ్డి



నందిగామ గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సిద్దరాములు



వెల్దుర్తిలో కళ్లద్దాలను పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ రమేష్, అధికారులు



కొంతాన్‌పల్లిలో మాట్లాడుతున్న సునీతా లక్ష్మారెడ్డి



కొల్చారంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కౌడిపల్లి, జనవరి 19, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు శిబిరాలను పేదలు సద్వినియోగంగా చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కౌడిపల్లి, జాజితండా పంచాయతీల్లో కంటి వెలుగు శిబిరాలను ఆయన ప్రారంభించారు. కౌడిపల్లి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు పరీక్షా కేంద్రాన్ని ఆయన ప్రారంభించినారు. సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు, సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర్లురెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగిస్తు రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమం 100 రోజుల పాటు కొనసాగుతుందన్నారు. కంటిపరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, అవసరమైనవారికి శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నేత పైడి శ్రీధర్‌గుప్త, జడ్‌పిటిసి కవితా అమర్‌సింగ్, ఎంపిపి రాజునాయక్, ఎంపిటిసి కాలేరు మంజులశివాంజనేయులు, ఉపసర్పంచ్ చంద్రం శ్రీనివాస్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు సార రామాగౌడు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ విజయనిర్మల, కౌడి పల్లి కంటివెలుగు బృందం మెడికల్ అధికారి రమేష్ బాబు సామాజిక ఆరోగ్య కే oద్రం సూపరింటెండెంట్ డాక్టర్ మనీష్, మెడికల్ అధికారి డాక్టర్ శ్రీకాంత్, ఎంపిడిఓ శ్రీనివాస్, తహసీల్దార్ కమలాద్రి, బిఆర్‌ఎస్ నాయకులు దుర్గారెడ్డి, శివాంజనేయులు, అమర్‌సింగ్, లంబాడి నర్సింలు, జగన్, మోతీలాల్ గౌడు, ఐకెపి ఎపిఎం సంగమేశ్వర్, వైద్య సిబ్బంది, కౌడిపల్లి గ్రామ కారోబార్ ఎల్లం, ప్రజలు పాల్గొన్నారు.

**మెదక్ పట్టణంలో...**

**మెదక్, జనవరి 19 ప్రభాతవార్త:** గురువారం మెదక్ పట్టణంలోని 18వ వార్డు గాంధీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ వంద పని దినాలలో రాష్ట్రంలో కోటిన్నర మందికి కంటి పరీక్షలు నిర్వహించి అతిపెద్ద కమ్యూనిటీ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా గిన్నీస్ రికార్డులకెక్కనున్నామన్నారు. నేడు జిల్లాలో 16 ప్రాంతాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రతి రోజు పట్టణాలలో 160 మంది, గ్రామీణ ప్రాంతాలలో 120 మంది వరకు కంటి పరీక్షలు నిర్వహించనున్నామని, ఇందుకోసం 8 మంది సభ్యులతో కూడిన 40 బృందాలను ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమం జూన్ 28వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్‌తో రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్యారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి లలిత, ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, జయరాజ్, లక్ష్మీనారాయణ గౌడ్, ఆర్‌కె. శ్రీనివాస్, విశ్వం, సమీయోద్దీన్, కిషోర్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, పాలిన్ రత్న, కిరణ్, నాయకులు రాగి అశోక్, కొర్వి రాములు, శ్రీధర్‌యాదవ్, అరవింద్‌గౌడ్, ముధసూదన్‌రావు, దుర్గాప్రసాద్, ప్రవీణ్‌గౌడ్, బొద్దుల కృష్ణ, అంజద్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఇందిరా, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**పాపన్నపేటలో...**

**పాపన్నపేట, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ పేదల కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి అధ్యక్షురాలు చందనరెడ్డి పేర్కొన్నారు. గురువారం పాపన్నపేటలోని పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఎంపిపి ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుమూర్తిగౌడ్, ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, అధికారులు, నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, హరిప్రసాద్ పాల్గొన్నారు.

**శివ్వంపేటలో...**

**మెదక్, జనవరి 19 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవవిడత కంటి వెలుగు శిబిరాన్ని శివ్వంపేటలో జిల్లా పరిషత్ ప్రణాళిక సంఘం సభ్యులు, జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త ప్రారంభించారు. ఈ సందర్బంగా పలువురు కంటి వెలుగు లబ్ధిదారులకు మహేష్‌గుప్త వైద్యశాఖ సిబ్బందితో కలిసి కంటి అద్దాలు అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా మహేష్‌గుప్త మాట్లాడుతూ, కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సంబంధిత శాఖ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి, సర్పంచి పత్రాల శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి పద్మ వెంకటేష్, మండల ప్రత్యేకాధికారి నర్సయ్య, ఎంపీడీవో కాసం నవీన్‌కుమార్, వైద్యాధికారులు సాయిసౌమ్య, సంధ్య, పాలకవర్గం సభ్యులు వంజరి కొండల్, పోచాగౌడ్, పంబాల సంతోష్, జ్యోతి సింహం, ఇసుగారి శ్రీనివాస్, కుంట రాజు పాల్గొన్నారు.

**మనోహరాబాద్‌లో...**

**మనోహరాబాద్, జనవరి 19 ప్రభాతవార్త:** రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు కంటి పరీక్షలు చేయించుకొని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ హేమలతశేఖర్‌గౌడ్ అన్నారు. గురువారం మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమానికి విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేష్, సర్పంచి లక్ష్మి, ఉపసర్పంచి మహేందర్, వివిధశాఖల అధికారులు, కంటి వెలుగు డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేట మండలంలో...**

**చిన్నశంకరంపేట, జనవరి 19,ప్రభాతవార్త:** ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు, శస్త్ర చికిత్సలు చేయిస్తుందని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడి తెలిపారు. గురువారం చిన్న శంకరంపేటలో రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి విడతలో చేపట్టిన కంటి వెలుగు ద్వారా మంచి ఫలితాలు రావడంతో రెండో విడత కంటి వెలుగును ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. 30ఏళ్ల పైబడిన వారు ఏడాదికి ఒకసారి కంటి పరీక్ష చేయించుకోవాలని అన్నారు. అలాగే, మండల పరిధి భాగిర్తిపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి, సూరారంలో జడ్పీటీసీ సభ్యురాలు మాధవిలు ప్రారంభించారు. కార్యక్రమంలో భారాస పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, రైతు బంధు మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పీఆర్‌ఏఈ విజయశేఖర్, ఎంపీడీవో ప్రవీణ్, సర్పంచ్‌లు రాజిరెడ్డి, నీరజ, దయానంద్,పోచయ్య, మాజిసర్పంచ్‌లు శ్రీమన్ రెడ్డి, రంగారావ్, నాయకులు గోపాల్‌రెడ్డి, గంగానరేందర్, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, జీవన్, శంకరయ్య, మనోజ్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 19, ప్రభాతవార్త :** పట్టణంలోని 1వ వార్డు పరిధిలో గురువారం ఏర్పాటు చేసిన రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో 90 రోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమం ప్రారంభించగానే తానూ కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, కమిషనర్ యాదగిరి, పాక్స్ చైర్మన్ బాదె చంద్రం, సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ రంజిత్, జిల్లా మలేరియా అధికారి కుమారస్వామి, వైద్యాధికారి డాక్టర్ లావణ్య, కౌన్సిలర్లు బొర్ర అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, గజవాడ నాగరాజు, దేమె యాదగిరి, నాయకులు దేవుని రాజు, చంద్రపు కొండల్‌రెడ్డి,చింతల యాదగిరి, మల్యాల కిషన్‌తో పాటు వైద్య బృందం, మెప్మా ఆర్‌పిలు, ఆశావర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**నిజాంపేట మండలంలో...**

**నిజాంపేట, జనవరి 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందిగామ, జడ్చెరువు తండా గ్రామాలలో గురువారం కంటివెలుగు శిబిరాలను ఎంపిపి దేశెట్టి సిద్దరాములు, ఇంచార్జి ఎంపిడివో రాజేంద్రప్రసాద్, డాక్టర్ హరిప్రియ ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు ప్రీతి, అరుణ్, పిహెచ్ఎన్ సత్తమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ శ్యామల, డాక్టర్ సాయికృష్ణ పాల్గొన్నారు.

**వెల్దుర్తి మండలంలో...**

**వెల్దుర్తి, జనవరి 19 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, డీఎస్‌వో శ్రీనివాస్, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, డాక్టర్ శిరీష అన్నారు. గురువారం వెల్దుర్తితోపాటు ఎం.జలాల్‌పూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి చూపుతో బాధపడుతున్నవారు తప్పకుండా కంటివెలుగు శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. 18 సంవత్సరాల పైబడిన వారందరికీ కంటి పరీక్షలు చేయడం జరుగుతుందని, అవసరమైన వారికి కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. శస్త్ర చికిత్సలు అవసరమున్నవారిని గుర్తించి హైదాబాద్‌లోని ఆసుపత్రుల్లో చేయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి ఆముద భాగ్యమ్మ ఆంజనేయులు, ఈవో బలరాంరెడ్డి, జలాల్‌పూర్ సర్పంచి లతకృష్ణ, ఎస్ఐ మధుసూదన్‌గౌడ్, ఎంపీటీసీ ప్రభాకర్‌గౌడ్, వార్డు సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, ఇమ్రాన్, కోఆప్షన్ సభ్యులు, సిబ్బంది పదీప్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. అలాగే మాసాయిపేట మండల పరిధిలోని పోతాన్‌పల్లిలో గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయం

### -రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి

**మెదక్, జనవరి 19 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమంలో ప్రజలు కంటి పరీక్షలు చేయించుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచి గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి గురువారం ఆమె ప్రారంభించారు. మొదటగా సునీతా లక్ష్మారెడ్డి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నర్సయ్య, ఎంపీడీవో నవీన్ కుమార్, ఎంపీవో తిరుపతిరెడ్డి, శివ్వంపేట వైద్యాధికారిణి డాక్టర్ సాయిసౌమ్య, డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రియాంక, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, సర్పంచులు గొల్ల చంద్రకళ శ్రీశైలం యాదవ్, పోతరాజు బాబురావు, ఎంపీటీసీ సభ్యులు మర్రి సత్తిరెడ్డి, ఉప సర్పంచులు సంధ్యారాణి శివకుమార్, ములుగు నాగేశ్వర రావు, నాయకులు యాదాగౌడ్, దేవలింగం, జగన్‌రెడ్డి, భూమలింగం, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఉసిరికపల్లి శ్రీనివాస్‌గౌడ్, మర్రి మహేందర్‌రెడ్డి, కాముని నాగేషన, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



తిర్మలాపూర్‌లో కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

**కొల్చారం మండలంలో...**

**కొల్చారం, జనవరి 19 ప్రభాతవార్త:** కంటి వెలుగు కార్యక్రమం వందరోజులపాటు ఓ ఉద్యమంలా కొనసాగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మంజులకాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌కుమార్, వైద్యులు రమేష్ అన్నారు. గురువారం కొల్చారం మండలంలోని సీతారాం తండా, తుక్కాపూర్ గ్రామాలలో కంటి వెలుగు ఉచిత వైద్య శిబిరాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగుల గణేష్‌రెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు, ఐకేపీ ఏపీఎం సుశీల్వ, సర్పంచులు శ్రీనివాస్ నాయక్, మాధవి శ్రీశైలం, ఎంపీటీసీ లలిత రాంచందర్, ఉప సర్పంచి శోభ శ్రీనివాస్, వైద్య సిబ్బంది సంగీత, నవీన, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**నర్సాపూర్ మండలంలో...**

**నర్సాపూర్, జనవరి 19.ప్రభాతవార్త:** కంటి వెలుగు కార్యక్రమంలో అందరూ భాగస్వాములై పకడ్బందిగా నిర్వహించాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎల్లారెడ్డిగూడా తండా, తిర్మలాపూర్ గ్రామంలో వారు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరీస్, డిపిఓ రాజేంద్ర ప్రసాద్, జిల్లా వైద్యాధికారి చందునాయక్, ఎంపిడిఓ మార్టిన్ లూథర్, తహశీల్దార్ ఆంజనేయులు, జడ్‌పిటీసీ బాబ్యనాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఎంపిపి జ్యోతి సురేశ్ నాయక్, ఎల్లారెడ్డి గుడా సర్పంచ్ సంతోష బిక్కునాయక్, తిర్మలాపూర్ సర్పంచ్ కవిత, పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్త, అశోక్‌గౌడ్,ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి. బిఆర్‌ఎస్ మండలఅధ్యక్షులు బోగ చంద్రశేఖర్, ఎంపిటీసి సంధ్యారాణి. ఆయా గ్రామాల సర్పంచ్‌లు జితేందర్‌రెడ్డి, శివకుమార్, సేనాధిపతి,ఉమ్లానాయక్, నాయకులు మూసాపేట రవి, సత్యంగౌడ్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లపోచమ్మ ఆలయంలో ఘనంగా చండీయాగం

**నర్సాపూర్, జనవరి 19, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని రెండు రోజుల పాటు జరిగిన శ్రీశీతలామాత (నల్లపోచమ్మ) ఆలయ 7 వ వార్షికోత్సవ ఉత్సవాల్లో బాగంగా గురువారం ఘనంగా ముగిసింది. శ్రీశీతలామాత నల్లపోచమ్మకు ప్రత్యేక పూజలు, చండీ యాగం, పూర్ణాహుతి ఘనంగా నిర్వహించగా సాయంత్రం అమ్మవారికి బోనాల ఊరేగింపు నిర్వహించడం జరిగింది. మహిళలు ఒడిబియ్యాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ నల్లపోచమ్మ శీతలా మాతను ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళ కమీషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి లు ఈ ఉత్సవాలకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు చండి యాగంలో బాగంగా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈపూజా కార్యక్రమాలను వేద పండితులు ఆలయ పురోహితులు హరికృష్ణశర్మ, హరిప్రసాద్ శర్మ బృందంచే వేద మంత్రోచ్ఛరణల మధ్యన వైదిక నిర్వహణ జరిగింది. ఈ ఉత్సవాలకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు.బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్త అధ్వర్యంలో ఆలయం వద్ద రెండవరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అన్నదానాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళ కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ ఈ శీతలామాత(నల్లపోచమ్మ) వార్షికోత్సవ ఉత్సవాలను నర్సాపూర్ పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకోవడం అబినందనీయమని అన్నారు. ఈమేరకు పట్టణ ప్రజలను అందరిని చల్లంగా చూడాలని అదేవిదంగా పాడిపంటలను సమృద్ధిగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉంచాలని అమ్మవారిని వారు వేడుకున్నారు. ఈ నల్లపోచమ్మ వార్షికోత్సవలకు పట్టణ ప్రజలతో పాటు పరిసరా గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ఈ వార్షికోత్సవ ఉత్సవంలో జడ్‌పిటీసి బాబ్యనాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్,బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్త, పట్టణ అధ్యక్షులు బిక్షపతి, ఆంజనేయులుగౌడ్, రిటర్డ్ ప్రధానోపాధ్యాయులు గుండం మోహన్‌రెడ్డి ,సత్యంగౌడ్, నిర్వాహక కమిటీ సభ్యులయలు హన్మంతు వెంకట రమణారావు, చౌటి జగదీశ్వర్, దండు దశరథ,ఆశన్నోల్ల శ్రీశైలంయాదవ్, ఎల్లపురం శ్రీనివాస్, ఎద్దు మల్లేష్‌యాదవ్, చింతకుంట శ్రీనివాస్ తదితరులు జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బిఆర్‌ఎస్ నాయకులు పైడి శ్రీధర్‌గుప్త, పాల్గొన్నారు.



మర్కుక్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న శివప్రసాద్

## ఆయిల్‌ఫామ్ తోటలో తొలిదశలో వచ్చే పూలను తొలగించాలి
### -జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

**మర్కుక్, జనవరి 19 (ప్రభాతవార్త):** ఆయిల్‌ఫామ్ తోటను సాగుచేసే రైతులు ఆయిల్‌ఫామ్ మొక్కలకు తొలిదశలో వచ్చే పూలను తొలగించాలని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ సూచించారు. గురువారం మర్కుక్‌లో రైతు జీవన్‌రెడ్డి సాగుచేసిన ఆయిల్‌ఫామ్ తోటలో మొదటి దశలో పూసిన పూల గుత్తులను తీయుటపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటిన 14 నుండి 18 నెలల్లో పూతకు వచ్చిన ఒక మొక్కపై ఆడ, మగ పుష్పాలు పూస్తాయి. వాటిని తొలిదశలో వేరువ్యవస్థ బాగా అభివృద్ధి చెందాలంటే వచ్చే పూలను తొలగించాలని తెలిపారు. ఈ ప్రక్రియ 30 నెలల వరకు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. సాంప్రదాయ నూనె గింజలకన్నా ఆయిల్‌ఫామ్ పంట నూనె దిగుబడి 4 నుండి 5 రెట్లు అధికంగా ఉంటుందని, ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటిన 4 సంవత్సరాల నుండి కాపు మొదలై 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడి ఆదాయం రైతులు పొందవచ్చని తెలిపారు. ఆయిల్‌ఫామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని రైతులందరూ సద్వినియోగం చేసుకొని ఆయిల్‌ఫామ్ సాగు తోటలకు మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి, మర్కుక్ ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి, ఆయిల్‌ఫెడ్ అధికారి విజయ్, ఏఈఓలు రజినికాంత్, విష్ణు, రైతులు పాల్గొన్నారు.

## 23న శ్రీవిద్యాధరి క్షేత్రంలో శ్రీసరస్వతి కటాక్షం

**వర్గల్, జనవరి 19 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో ఈనెల 23వ తేదీ సోమవారం సాయంత్రం ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఉపన్యాసకేసరి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారిచే శ్రీ సరస్వతి కటాక్షం ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం జరుగనుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సమన్వయకర్త యాయవరం రాజశేఖరశర్మ, వేద పండితులు నాగరాజుశర్మలు వారికి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమానికి భక్తులు, ఆధ్యాత్మిక అభిమానులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## బిసి సేవారత్న అవార్డు గ్రహీతలకు సన్మానం



రాగుల రాజు, బలరాంలను సన్మానిస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, జనవరి 19 (ప్రభాతవార్త):** మండల కేంద్రానికి చెందిన రాగుల రాజు, రాగుల బలరాంముదిరాజ్‌లకు ఇటీవల బిసి సేవారత్న అవార్డులు రావడంతో గురువారం ఎంపిపి బాలేషంగౌడ్, రజకసంఘం మండల అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేశ్ వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగదేవ్‌పూర్ మండల వాసులకు బిసి సేవారత్న అవార్డులు రావడం హర్షణీయమని, బిసిల ఐక్యత కొరకు అన్ని గ్రూపుల వారు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోయ శ్రీనివాస్‌ను పరామర్శించిన ఎంపి, ప్రజాప్రతినిధులు

**మిరుదొడ్డి, జనవరి 19, ప్రభాతవార్త :** అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు జిల్లా గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ బోయ శ్రీనివాస్ ఇటీవల కంటి అపరేషన్ చేసుకున్న విషయం తెలుసుకున్న మిరుదొడ్డి మండల ప్రజాప్రతినిధులు అయనను గురువారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో జడ్పీటిసి సుకురి లక్ష్మీలింగం, మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, మోతె సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, మల్లుపల్లి సర్పంచ్ సిద్ది భూపతిగౌడ్, కో-అప్షన్ సభ్యులు అహ్మద్, బిఆర్‌ఎస్ నాయకులు బాపురెడ్డి, అయితం శ్రీనివాస్, రంజిత్, వంగరి ఎల్లం ఉన్నారు. అలాగే మెదక్ ఎంపి, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి బోయ శ్రీనివాస్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట దుబ్బారాజం, అయితం శ్రీనివాస్, రంజిత్, జీడిపల్లి రవి, సర్పంచ్ గుండా శంకర్, చిట్టాపూర్ సర్పంచ్ రాజు,ఎంపిటిసి చిరంజీవి, మల్లారెడ్డి, సిద్దిరాములు, కుమార్, రాజు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన జడ్పీటీసీ

**రాయపోల్, జనవరి 19, ప్రభాతవార్త :** పేద కుటుంబాలకు అండగా ఉంటానని జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి అన్నారు. రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఇటీవల అప్పులబాధతో ఆత్మహత్య చేసుకున్న లాలు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎక్కల మల్లేశం,రైతుబంధు గ్రామ అధ్యక్షులు నామసాని స్వామి, నాయకులు రాజానర్సు, ఆంజనేయులు, యాదగిరి, బాల్‌నర్సింలు, ఆనంద్,మధు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టానికి పరిహారం చెల్లించండి ..

**అక్కన్నపేట, జనవరి 19, ప్రభాతవార్త :** ఆదిలోనే హంసపాదు తరహాలో ధాన్యం సాగు చేసే రైతన్నకు మడిదశలోనే పురుగులు తొలిచి నష్టపోయిన వరి రైతాంగానికి వ్యవసాయశాఖాధికారులు నష్టపరిహారం చెల్లించేందుకు గాను నివేదికలు సిద్దంచేసి ఉన్నతాధికారులకు పంపించాలని సిపిఐ అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ వేడుకున్నారు.

## పేదలకు అండగా నిలుస్తున్న ఎంపి

**తొగుట, జనవరి 19, ప్రభాతవార్త:** మెదక్ ఎంపి, జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి పేదలకు అండగా నిలుస్తున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. వెంకట్రావ్‌పేటలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కంకనాల నరసింహులు, సర్పంచ్ పత్కుల లీలాదేవి వెంకటేశంతో కలిసి గురువారం సిఎం సహాయ నిధి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. శిరీష 14000, లక్ష్మీ 9000,రాణి 24000 శ్రీకాంత్ 25000లకు రూపాల చెక్కులను పంపిణీ చేశారు. కార్పోరేట్ అసుపత్రుల్లో పేదలు మెరుగైన వైద్యం పొందడానికి సిఎం సహాయనిధి ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నర్సింగరావు, బండకాడి గణేష్‌గౌడ్, బండారు స్వామిగౌడ్, ఈదుగాళ్ల పర్శరాములు, సుతారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలి : వైస్ ఎంపిపి

**తొగుట, జనవరి 19, ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం కాన్గల్‌లో సర్పంచ్ ప్రేమలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో మురికి కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణం చేయాలని నిర్ణయించారు. గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీలో ఉన్న నిధులు సరిపోవడం లేదని సర్పంచ్, వార్డు సభ్యులు తెలుపగా నిధుల కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ మందారం మల్లయ్య, వార్డు సభ్యులు బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైస్ ఎంపిపి శ్రీకాంత్‌రెడ్డి



దుబ్బాకలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపి



బెజ్జంకిలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న రసమయి



చంద్లాపూర్‌లో కంటి వెలుగును ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్ రోజాశర్మ



నంగునూర్ మండలంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



హుస్నాబాద్‌లో కంటివెలుగును ప్రారంభించిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్



అక్కన్నపేట మండల కేంద్రంలో కంటివెలుగు ప్రారంభం

# దేశానికే ఆదర్శం 'కంటివెలుగు'

**దుబ్బాక/నంగునూర్/చిన్నకోడూరు/బెజ్జంకి, జనవరి 19, ప్రభాతవార్త :**

దుబ్బాక నియోజకవర్గపరిధిలోని భూంపల్లి అక్బర్‌పేట మండలం చిన్ననిజాంపేటలో ఏర్పాటుచేసిన కంటివెలుగు కేంద్రాన్ని ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలత, జడ్పీటిసి కడతల రవీందర్‌రెడ్డి, సర్పంచ్ శేర్ల రచనకైలాష్ తో కలిసి ప్రారంభించారు. కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురికి సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కైలాష్, ఎఎంసి చైర్మన్ చింతల జ్యోతికృష్ణ, ఎంపిటిసి మంగళగిరి అంజమ్మ, ఎంపిడిఓ భాస్కర్‌శర్మ, నరేందర్ రెడ్డి, పంచాయతీకార్యదర్శి, వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు, బిఆర్‌ఎస్ నాయకలు తదితరులు పాల్గొన్నారు.

**కంటి వెలుగును ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే**

దుబ్బాక మండల పరిధిలోని అప్పనపల్లి, అకారం గ్రామాల్లో ఏర్పాటుచేసిన కంటివెలుగు శిబిరాలను ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రారంభించారు. కంటి సమస్యలతో బాధపడే వారు కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు పుష్పలత, రవీందర్‌రెడ్డి, దుంపటి లక్ష్మీ పోశాద్రి, కాస నాగభూషణం, లావణ్య యాదగిరి, లక్ష్మీనారాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**నంగునూర్‌లో...**

అంధత్వ నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఖానాపూర్, అంక్షాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాలన ఆయన ప్రారంభించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అలాగే కంటి వైద్య శిబిరాలను పంచాయతీరాజ్ అధికారి వేవకిదేవి, వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అఫీసర్ అజీముద్దీన్‌లు వైద్య శిబిరాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, ఐలేని సత్తవ్వ, ఎంపిడిఓ వేణుగోపాల్, పిఎసిఎస్ చైర్మన్ రమేష్‌గౌడ్, డాక్టర్ ప్రవీణ్‌నాయక్, వైద్య సిబ్బంది మహేందర్, లింగం పాల్గొన్నారు.

**బెజ్జంకిలో...**

ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత కంటివెలుగు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలు కంటి చికిత్సలు చేయించుకునేలా చూడాలన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు లింగాల నిర్మల, కనగండ్ల కవిత, దా్యవనపల్లి మంజుల, కచ్చు రాజయ్య, విజయ ప్రకాష్‌రావు, దమ్మని రాము, డాక్టర్ వినోద్ బాబ్జి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పాకల మహిపాల్‌రెడ్డి, వైద్య సిబ్బంది, అశ కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**

కంటి వెలుగు పథకం దేశానికే అదర్శవంతంగా నిలుస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని ఇబ్రహీంనగర్‌లో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, ఎంపిపి కూర మాణిక్యరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం అమె మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే మండల పరిధిలోని చంద్లాపూర్‌లో కంటివెలుగు శిబిరాన్ని అమె ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు కీసరి పాపయ్య, చంద్రకళరవిగౌడ్, దుర్గారెడ్డి, చంద్రమౌళిగౌడ్, శ్రీనివాస్, సరిత, కనకరాజ, కుంటయ్య, జ్యోతిచంద్రం పాల్గొన్నారు.

**అంధత్వ నివారణకు కంటివెలుగు: ఎమ్మెల్యే**

**హుస్నాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం రెండోవిడత చేపట్టిన కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. గురువారం 1వ, 11వ వార్డుల్లో కంటివెలుగు శిబిరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కంటివెలుగు శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు, శస్త్రచికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు కొంకట నళినీదేవి రవీందర్, వాల సుప్రజనవీన్ రావు, బొల్లి కల్పన శ్రీనివాస్, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, పార్టీ అధ్యక్షులు వంగ వెంకట్రాంరెడ్డి, కమిషనర్ సుంకె రాజమల్లయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

**బల్లునాయక్ తండాలో...**

మండలంలోని బల్లునాయక్‌తండా గ్రామ పంచాయతీలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి లకావత్ మానససుభాష్ నేతృత్వంలో ఎమ్మెల్యే వొడతెల సతీష్ కుమార్ ప్రారంభించారు. అలాగే అక్కన్నపేట మండలంలోని రామవరంలో జడ్పీటిసి భూక్య మంగశ్రీనివాస్, ఎంపిడివో కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

**అక్కన్నపేటలో....**

**అక్కన్నపేట, జనవరి 19, ప్రభాతవార్త**

అక్కన్నపేట మండల కేంద్రంలో సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జడ్పీటిసి సభ్యురాలు భూక్య మంగశ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సీతారం, ఎంపిడివో సత్యపాల్‌రెడ్డి, ఏంపివో రవికుమార్, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, రైతు సమన్వయ కమిటీ సభ్యులు కందుల రాంరెడ్డి, వైద్యాధికారులు రమ్య, వినీత, వినోద్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.



ఇటిక్యాలలో కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎంపిపి

**జగదేవ్‌పూర్ మండలంలో...**

**జగదేవ్‌పూర్, జనవరి 19 (ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు పథకాన్ని 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఇటిక్యాల, అనంతసాగర్ గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. ఈ పరీక్ష కేంద్రాలలో కంటి ఆపరేషన్‌కు 30 మందిని, కంటి అద్దాలను 51 మందికి ఇచ్చేందుకు వైద్యులు గుర్తించినట్లు వైద్యాధికారి సత్యప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారిణి, జిల్లా బిసి సంక్షేమాధికారిణి సరోజ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు రావికంటి చంద్రశేఖర్, దండు లావణ్యమల్లేషంముదిరాజ్, జగదేవ్‌పూర్ పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, తెరాస మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఎక్బాల్, జగదేవ్‌పూర్ ఎంపిటిసి కవితశ్రీనివాస్‌రెడ్డి, ఆయుర్వేద వైద్యాధికారి దీపాంజలి, వైద్య సిబ్బంది, బిఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అక్కారంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రతాప్‌రెడ్డి

## సామాన్య ప్రజలకు వరం 'కంటి వెలుగు'
### -ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, జనవరి 19 (ప్రభాతవార్త):** కంటి వెలుగు కార్యక్రమాన్ని గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో గురువారం రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13వేల గ్రామాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో, పట్టణాలలో కంటి వెలుగు కార్యక్రమం యజ్ఞంలా కొనసాగుతుందన్నారు. గ్రామాల్లోని ప్రతి వ్యక్తి కంటి వెలుగు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఎంపిపి దాసరి అమరావతి, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, సర్పంచ్ బాల్‌చంద్రం, ఎంపిటిసి ఆంజనేయులు, గ్రామస్థులు, బిఆర్‌ఎస్ నాయకులు, అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి : ఏఎంసి చైర్మన్



ములుగులో కంటి వెలుగును ప్రారంభిస్తున్న ఏఎంసి చైర్మన్ జహంగీర్

**ములుగు, జనవరి 19 (ప్రభాతవార్త):** కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగంచేసుకోవాలని వంటిమామిడి ఏఎంసి చైర్మన్ జహంగీర్ పేర్కొన్నారు. గురువారం ములుగులో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ బట్టు మాధవి ఆధ్వర్యంలో ఏఎంసి చైర్మన్ జహంగీర్ జెడ్‌పిటిసి జయమ్మ అర్జున్‌గౌడ్, రైతు సమితి అధ్యక్షుడు సందుగారి నరసింహారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి, ఎంపిటిసి హరిబాబులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ జహంగీర్ మాట్లాడుతూ కంటి వెలుగు ద్వారా ఎంతో మంది పేద వృద్ధులు కంటి సమస్యలను నయం చేసుకుంటున్నారని తెలిపారు.

## అంబర్‌పేటలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ

**వర్గల్, జనవరి 19 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం అంబర్‌పేట గ్రామంలో గురువారం కంటివెలుగు శిబిరాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి సమస్యలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, ఏసిపి రమేష్, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ విజయరాణి, గ్రామ సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, ఎంపిపి లతారమేష్, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి, తహసీల్దార్ సతీష్, పిఎసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, వైద్యాధికారి హరిత పాల్గొన్నారు.



అంబర్‌పేటలో కంటి అద్దాలను అందజేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ బాల్‌చంద్రం

## తహసీల్దార్‌ను సన్మానించిన అక్కారం సర్పంచ్

**గజ్వేల్, జనవరి 19 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన గజ్వేల్ మండల తహసీల్దార్ బాల్‌రాజ్‌ను సర్పంచ్ గునిశెట్టి బాల్ చంద్రంతోపాటు గ్రామస్థులు శాలువాతో సన్మానించి పూలమొక్కను అందజేశారు. ఆయన వెంట ఆర్ఐ కృష్ణ, ఎంపిటిసి ఆంజనేయులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు ఎత్తివేయాలి



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న యుఎస్‌పిసి బాధ్యులు

**గజ్వేల్, జనవరి 19 (ప్రభాతవార్త):** నిజామాబాద్ జిల్లా కోటగిరిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ టీచర్ మల్లికార్జున్‌పై జరిగిన దౌర్జన్యాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ గజ్వేల్ డివిజన్ ఖండిస్తున్నట్లు యుఎస్‌పిసి బాధ్యులు వలిఅహ్మద్, మల్లికార్జున్, రాజులు, సుంచు నరేందర్, సత్యనారాయణ, విద్యాసాగర్‌లు తెలిపారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్దఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో టీచర్లు స్వేచ్ఛగా పాఠాలు చెప్పే వాతావరణం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో టీచర్లు స్వేచ్ఛగా పాఠాలు బోధించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో వివిధ మండలాల బాధ్యులు సత్తయ్య, రాజయ్య, శ్రీనివాస్, పర్వతం నర్సయ్య, రాములు, శేషాచారి, సక్రియ, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశం, మహబూబ్‌పాషా, నర్సింహా, శ్రీనివాస్, మాదిగ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, సీనియర్ నాయకులు రామచంద్రం, భాస్కర్, కృష్ణ, కర్ణాకర్, ఎల్లయ్య, శ్రీనివాస్, వరప్రసాద్, నాగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వేమన పద్యాలు నిత్య సత్యాలు

**సిద్దిపేట రూరల్, జనవరి 19, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరి జీవితంలో జరిగే నిత్య సత్యాలు వేమన పద్యాలని శ్రీవాల్మీకి సోమన పోతన వేమన సాహిత్య వేదిక అధ్యక్షులు మణిపూసల వేమన బిరుదాంకితుడు శ్రీచరణ్ సాయిదాస్ అన్నారు. వేమన జయంతి సందర్భంగా గురువారం సిద్దిపేటలో వేమన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ సులభంగా అర్థమయ్యేలా వేమన పద్యాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎన్నవెల్లి రాజమౌళి, ఉండ్రాళ్ల రాజేశం, బస్వరాజ్ కుమార్‌లు పాల్గొన్నారు.



వేమన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులే అర్పిస్తున్న దృశ్యం

## తోటపల్లిలో మహిళలకు నాటుకోళ్ల పంపిణీ

**హుస్నాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో మహిళలకు భరోసా కల్పించేందుకుగాను బాలవికాస సంస్థ నాటుకోడి పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలవికాస సంస్థకు చెందిన బాలక్కకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బాలవికాస సంస్థకు చెందిన జ్యోతి, నిర్మల, వాటర్ ఫెడరేషన్ సభ్యులు బంక చందు, పిల్లి జ్యోతి, పోలుమల్ల నిర్మల, శాతవేణి కవిత, వల్లపు రేణుక, బంక సారవ్వ, పోలు మల్లవ్వ, పోలు లావణ్య, శాతవేణి ప్రవళిక, శాతవేణి మమత, బాలవికాస సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, జనవరి 19 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన శివ్వోళ్ళ ఎల్లవ్వ గతకొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. విషయం తెలుసుకున్న సేవారత్న రాష్ట్ర అవార్డు గ్రహీత మేకల కనకయ్యముదిరాజ్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.4వేల ఆర్థిక సహాయం అందించారు. వారితో పాటు బిఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేష్‌ముదిరాజ్, నాయకులు చెక్కల నర్సింలు, మల్లేష్, నర్సింలు, శ్రీను, మల్లయ్య, నర్సయ్య, కొట్టాల మహేష్, బాలకిషన్‌లు ఉన్నారు.

## నకిలీ పోలీస్ అరెస్ట్

**జగదేవ్‌పూర్, జనవరి 19 (ప్రభాతవార్త):** పోలీస్ వేషంతో ప్రజలను మోసం చేస్తున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసిన సంఘటన జగదేవ్‌పూర్ శివారులో జరిగింది. గజ్వేల్ ఏసిపి ఎం.రమేష్ కథనం ప్రకారం... జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణమూర్తి, ఏఎస్ఐ వెంకటరమణారెడ్డి సిబ్బందితో కలిసి గ్రామ శివారులోని కెనాల్‌వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. అదే సమయంలో మునిగడప గ్రామానికి చెందిన గుర్రం నరేష్(32) బైక్‌పై వెళ్తూ అనుమానంగా కనిపించడంతో ఆపే ప్రయత్నం చేయగా తప్పించుకొని పోవడంతో వెంబడించి పట్టుకున్నారు. అతడి బ్యాగ్‌ను పరిశీలించగా అందులో పోలీస్ యూనిఫామ్ ధరించిన ఫోటోలు, ఒక బొమ్మ తుపాకి,ఎయిర్ గన్, రెండు సెల్‌ఫోన్‌లు, లాప్‌టాప్, పెన్‌డ్రైవ్, హార్డ్‌డిస్క్ ఉండగా వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు నరేష్‌ను ఎస్ఐ కృష్ణమూర్తి, గజ్వేల్ రూరల్ సిఐ రాజశేఖర్‌రెడ్డి విచారించగా పోలీస్ యూనిఫాంలో దిగిన ఫోటోలు స్నేహితులకు, ఇతరులకు చూపిస్తూ ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఎస్ఐగా పనిచేస్తున్నానని చెప్పుకుంటూ ఆన్‌లైన్ యాప్ నందు పోలీసు యూనిఫాంలో ఉన్న ఫోటోలు డిపిగా పెట్టుకొని అమ్మాయిలతో, ఇతరులతో న్యూడ్ ఫోన్‌కాల్స్ మాట్లాడుతూ మాట్లాడిన కాల్స్ రికార్డుచేసి నేను హార్డ్‌డిస్క్‌లో సేవ్ చేసుకున్నాని పలు విధాలుగా వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ మోసం చేస్తున్నట్లు ఒప్పుకున్నాడని వారు తెలిపారు. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసినట్లు వారు పేర్కొన్నారు.

**అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి : ఏసిపి**

పోలీసులమని చెప్పి పోలీస్ వేషధారణతో ఫోటోలు దిగి పోలీసు ఇన్ఫార్మర్లమని చెప్పుకుంటూ ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే 100 నెంబర్‌కు లేదా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా నిందితుడు నరేష్‌తో ఎవరైనా ఇబ్బంది పడిన మహిళలు, ప్రజలు ఎవరైనా ఉంటే నిర్భయంగా ముందుకువచ్చి పోలీస్ స్టేషన్‌లో లేదా సిద్దిపేట షీటీమ్ 7901640473 లేదా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, గజ్వేల్ ఏసిపి 8333998684 నెంబర్లకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను అత్యంత గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి

**సిద్దిపేట రూరల్, జనవరి 19, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మందపల్లి ఎఆర్‌హెడ్ క్వార్టర్స్ రాజీవ్ రహదారిపై బుధవారం రాత్రి అటో కారు ఢీ కొన్న సంఘటనలో ఇద్దరు మహిళలు మృతి చెందగా పలువురు గాయలకు గురయ్యారని టూ టౌన్ పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన 9 మంది మందపల్లి నుంచి అటోలో గంగాపూర్ తిరిగి వెళ్తుండగా రాజీవ్ రహదారిపై హైదారాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న కారు అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి అటోను ఢీ కొట్టినట్లు తెలిపారు. సంఘటనలో నవ్యశ్రీ, అరుణలు అక్కడికక్కడే మృతి చెందగా మరో 7 గురు తీవ్ర గాయలకు గురయ్యారని తెలిపారు. 7 గురిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో గాంధీకి రెఫర్ చేసినట్లు వివరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

